నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
1
మంగళవారం ఫిబ్రవరి 20, 2024 www.navatelangana.com

స.హ చట్టం జిల్లా జాయింట్ సెక్రెటరీగా రతన్ కుమార్



నవతెలంగాణ-రామారెడ్డి

సమాచార హక్కు చట్టం జిల్లా జాయింట్ సెక్రెటరీగా మండలంలోని ఉప్పల్‌వాయి గ్రామానికి చెందిన సంకి రతన్ కుమార్ నియామకమయ్యారు. జిల్లా కార్యాలయంలో స.హా.చట్టం రాష్ట్ర డైరెక్టర్ యం.ఎ సలీమ్ సోమవారం సంకి రతన్ కుమార్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం రతన్‌కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను, నా బాధ్యతగా సక్రమంగా నిర్వహిస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమాచార హక్కు చట్టంపై ప్రజలలో అవగాహన కల్పిస్తానని వివరించారు. అవినీతి ఎక్కడ ఉంటే అక్కడ సమాచార హక్కు చట్టం ఉంటుందని ప్రజలకు తెలిసే విధంగా పనిచేస్తానని అన్నారు. సమాచార హక్కు చట్టం కామారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీగా నియమించిన రాష్ట్ర డైరెక్టర్ యం.ఎ సలీమ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థులకు అల్పాహారం



నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా సాయంత్రం మండలంలోని పాఠశాలలకు చెందిన 400 మంది విద్యార్థులకు నారెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా అల్పాహారాన్ని నారెడ్డి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, స్థానిక జెడ్పిటిసి నారెడ్డి మోహన్‌రెడ్డి సోమవారం ఆయా పాఠశాలలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు సాయంత్రం సమయంలో ప్రత్యేక తరగతుల్లో అల్పాహారం లేదని, ఉపాధ్యాయులు తమ దృష్టికి తీసుకొచ్చారని, వెంటనే స్పందించి నారెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా మండల విద్యార్థులకు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రెడ్డినాయక్, లక్ష్మీరాజం, బోజునాయక్, కుమ్మరి శంకర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనివ్వాలి

- అదనపు కలెక్టర్ చంద్ర మోహన్
- ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరణ



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 65 ఫిర్యాదులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి 10 వినతులు రాగ, రెవెన్యూ శాఖకు సంబంధించి 27, పోలీసు, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 5 ఫిర్యాదులు వచ్చాయి. ఉపాధి శాఖకు సంబంధించి 6 వినతులు వచ్చాయి. అదేవిధంగా మున్సిపాలిటీ, ఆర్టీసీ, డిఆర్‌డిఓ విభాగాలకు సంబంధించి రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, లీడ్ బ్యాంక్, జిల్లా పరిషత్, గిరిజన సంక్షేమానికి సంబంధించి ఒక్కొక్క వినతులు రాగా వాటిని సంబంధిత శాఖలకు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకోర్చివస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన వినతులుపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, తీసుకున్న చర్యలపై ఫిర్యాదు దారులకు సమాచారమిస్తూ ప్రజావాణి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ చందర్, డిఆర్‌డిఓ పద్మజ రాణి, కలెక్టరేట్ ఏ.ఓ. మసూర్ అహ్మద్, సూపరింటెండెంట్ ప్రేమ్‌కుమార్, వివిధ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మూడేండ్లుగా తిరుగుతున్నా..



కామారెడ్డి మండలం లింగయ్యపల్లి గ్రామానికి చెందినవాడిని. నా పేరు సిద్ధరాములు. కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి శివారులో 611 సర్వే నెంబర్‌లో 86 గుంటల భూమి ఉంది. అందులో నుంచి తన మనుమల్ల అయినా గుంటలు సాయిలు పేరు మీద 26 గుంటలు, శేఖర్ పేరుమీద 26 గుంటల భూమి, మూడు గుంటల భూమిని కోడలు కవిత పేరు మీద రిజిస్టర్ చేసి ఇచ్చాను. ఇది పోను మిగిలిన 31 గుంటల భూమి మాత్రం నా పేరుపై పట్టా కావడం లేదు. గత మూడు సంవత్సరాల నుంచి ఆర్డిఓ, ఎమ్మార్వో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నాను. తనకు చెందిన భూమి తిమ్మక్‌పల్లి గ్రామ శివారులో 153 సర్వే నెంబర్లో 29 భూమి ఉంటుంది. అది సైతం ఇప్పటివరకు ఆన్లైన్‌లో ఎక్కలేదు. ధరణితో నేను తిప్పలు పడుతున్నాను. - సిద్ధ రాములు

ఆరోగ్యం క్షీణిస్తోంది



నా పేరు ముత్యాల నారాయణ. మాది కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామం. 841 సర్వే నెంబర్లు నాలుగు గుంటల భూమి ఉంది. ధరణిలో అది ఎక్కడం లేదు. తాను 80 సంవత్సరాలు దాటిన వృద్ధుడిని. ఇప్పటికీ అధికారుల చుట్టూ తిరుగు తున్నాను. ఇది అమ్మి తనకు ఏదో ఖర్చులకు వస్తుందనుకుంటే ఆన్లైన్లో అధికారులు ఎక్కిం చడం లేదు. నాకు కుమారులు ఉన్నారు. వారు కూలి పని చేసుకుని జీవిస్తున్నారు. నా ఆరోగ్యం బాగాలేదు. బాగా చేయించుకోవడానికి భూమి సైతం ఉపయోగపడుతుందనుకుంటే అధికారులు మాత్రం కనికరించడం లేదు. - ముత్యాల నారాయణ

రైతుబంధు డబ్బులు రావడం లేదు



నాది నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండలం ఇలేగావ్ గ్రామం. నా పేరు కాసిం షేక్. ఎకరం భూమి ఉంది. మొదట్లో ఆ భూమి రైతుబంధు డబ్బులు రెండుసార్లు వచ్చాయి. ఆ తర్వాత రావడం లేదు. సర్వేనెంబర్ 86/ఆ 3లో ఈ ఎకరం భూమి ఉంది. నేను ఐదు సంవత్సరాలుగా అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నా. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుబంధు డబ్బులు వచ్చే విధంగా చూడాలి. - కాసిం షేక్

ఏడు గుంటల భూమిని ఆన్‌లైన్ చేయడం లేదు

తాడ్వాయి మండలం దేమీకలాన్‌కు చెందిన నా పేరు మెట్టు బాల సాయిలు. సర్వే నెంబర్ 460/ఎలో పాస్‌బుక్‌లో 12 గుంటల భూమి ఉంది. కానీ ఆన్‌లైన్‌లో మాత్రం ఐదుగుంటలే చూపిస్తోంది. మిగిలిన ఏడు గుంటలు ఇప్పటివరకు తన పేరుపై ఆన్‌లైన్‌లో కనిపించడం లేదు. ఈ విషయంపై రెండున్నర సంవత్సరాలుగా అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదు. ప్రజావాణికి రావడం అధికారులు ఇచ్చే రసీదు తీసుకోవడం వెళ్లిపోవడం వరకే జరుగుతుంది. - మెట్టు బాల సాయిలు

గ్రామ పంచాయతీ కార్మికులకు, సిబ్బందికి
పెండింగ్ వేతనాలను ఇవ్వాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు, నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

గ్రామపంచాయతీ కార్మికుల సిబ్బందికి ఇచ్చే వేతనాలను వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ అన్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ వర్కర్స్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జిల్లా జాయింట్ కలెక్టర్ గలకు మెమొరాండం అందజేశారు. అనంతరం గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ.. జిల్లాలో గ్రామ పంచాయతీ కార్మికుల కు, సిబ్బంది కి గత 6 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, దీనితో కార్మికులు బతకడం కష్టం అవుతుందన్నారు. వెం టనే పెండింగ్లో ఉన్న వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ చేయాలని, డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ని పర్మినెంట్ చేయాలని వేతనాలు పెంచాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని, కారోబార్,బిల్ కలెక్టర్ల ను సహాయ కార్యదర్శులు గా నియమించాలన్నారు.

పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక మంలో సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్ గౌడ్, జిల్లా అధ్యక్షులు బాలనర్సు, ఉపాధ్యక్షులు రాజయ్య, శ్యాం, స్వామి, రవి, ప్రవీణ్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల
పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కన్వీనర్ కె.చంద్రశేఖర్
- కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు, సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలిలని సీఐటీయూ జిల్లా కన్వీనర్ కె.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కన్వీనర్ కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు గత 5 నెలలుగా పెండింగ్ బిల్లులు చెల్లించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరిస్తామని చెప్పి, ఎన్నికల్లో ప్రకటించిన మ్యానిఫెస్టోను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అందుకు అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ పెండింగ్ బిల్లులు తదితర న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సరస్వతి, కిరణ్, ఉలుబాయ్, షబ్బీర్, సాయిలు, మునీరు, నర్సుబాయ్, పాషా పాల్గొన్నారు.

ప్రైవేటు వాహనాల పార్కింగ్‌కు అడ్డగా..
ప్రభుత్వ కార్యాలయం



కార్యాలయ ఆవరణలో కార్లను పార్కింగ్ చేసిన దృశ్యం

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న రోడ్డు భవనాల శాఖ కార్యాలయం ఆవరణ ప్రైవేట్ వ్యక్తుల కార్ల పార్కింగ్‌కు అడ్డాగా మారింది. సమీపంలోని కాలనీకి చెందిన కొంతమంది వ్యక్తులు వారికి సంబంధించిన కార్లను పార్కింగ్ చేస్తూ పార్కింగ్ అడ్డాగా మార్చి వేశారు. ఆర్అండ్‌బీ కార్యాలయం విశాలంగా ఉండడంతో సమీప నివాసాలలో ఉన్నవారు కొంతమంది ప్రతిరోజు వారి కార్లను పార్కింగ్ అడ్డాగా చేసుకున్నారని, ఎన్నిసార్లు చెప్పినా, హెచ్చరించినా పద్ధతి మార్చుకోవడం లేదని ఆ కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాన్ని దర్జాగా కార్ల పార్కింగ్ అడ్డాగా చేసుకున్న వారిపై సంబంధిత శాఖ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన వైస్ చైర్‌పర్సన్



కమిషనర్‌ను సన్మానిస్తున్న వైస్‌చైర్‌పర్సన్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డికి బదిలీపై వచ్చిన నూతన మున్సిపల్ కమిషనర్ సుజాతను మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖ ర్‌రెడ్డి సోమవారం కమిషనర్ సుజాతను మర్యాద పూర్వకంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డ్ కౌన్సిలర్ చట్లా వంశి, యూత్ నాయకులు ఇమ్రాన్, శివ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

రైతుల ముఖాల్లో ఆనందం చూడటమే నా చిరకాల స్వప్నమని రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అంకోల్‌తండా ఎంపీటీసీ భర్త సవాయిసింగ్, గ్రామ రైతులతో ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ.. నేడు చివరి ఆయకట్టు రైతుల కోసం సాగునీటి అధికారులు నిజాంసాగర్ నీరు విడుదల చేశారని అందుకు రైతులు సాగు నీటిని సద్వినియోగం చేసుకొని పొదుపుగా వాడు కోవాలన్నారు. ఈ సందర్భంగా అంకుల్ తాండకు చెందిన కొందరు రైతులు మాట్లాడుతూ.. నిజాం సాగర్ ఆయకట్టు కింద ఉన్న ఆయకట్టు భూముల్లో సాగవుతున్న వరి పంట పొట్ట దశలో ఉందని, అందుకు అనుగుణంగా సాగునీరు విడుదల చేయాలని ఎమ్మెల్యేను కోరారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని, పంటలకు ఎంత అవసరముంటే అంతే ఉప యోగించుకోవాలని, వృథా చేయవద్దని ఎమ్మెల్యే పోచారం అక్కడున్న రైతులకు సూచించారు. ఒక్క చుక్క కూడా నీరు వృథా పోవద్దని అన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు కెనాల్ కట్టపై పర్యటించి వివరాలు తెలుసుకో వాలన్నారు. రబీ పంటకు ఒక్క గుంట కూడా ఎండకుండా సాగునీటిని తీసుకు రావడమే లక్ష్యంగా ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించగానే సాగునీటి విడుదలకు సుముఖంగా స్పందించడంతో నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేయడం జరిగిందని, ప్రభుత్వానికి, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చిన్నపాటి ఆపరేషన్ వల్ల గత వారం రోజులుగా హైదరాబాదులో ఉండవలసి వచ్చిందని, మరో రెండు రోజుల్లో హైదరాబాద్ నుంచి బాన్సువాడకు వస్తున్నానని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని రైతులను సూచించారు.

సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు.. ఛత్రపతి శివాజీ

- ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి
- ఐలాపూర్‌లో శివాజీ విగ్రహం ఆవిష్కరణ



విగ్రహ ఆవిష్కరణలో మాట్లాడుతున్న పైడి ఎల్లారెడ్డి

నవతెలంగాణ-లింగంపేట్

సామ్రాజ్య వాదపు వ్యతిరేక శక్తులను వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని, మకుటం లేని మహారాజు అని ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి అన్నారు. సోమవారం ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని లింగంపేట్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ సమీపంలో ఛత్రపతి శివాజీ విగ్రహం నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం లింగంపేట్ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ఐలాపూర్ గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు. ఐలాపూర్ గ్రామంలో ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి ఛత్రపతి శివాజీ విగ్రహ దాత అయిన పైడి ఎల్లారెడ్డి చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం శివాజీ యూత్ సభ్యులు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల భూమిని రక్షించాలి

- కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన
- ఆర్డీవోకు వినతి పత్రం



వినతిపత్రం అందజేస్తున్న గీత కార్మికులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలో పట్టణ సంఘంలోని పసుపు వాపు వద్ద గల 8 ఎకరాల ఆరు గుంటల భూమిని కబ్జాదారుల నుంచి రక్షించాలని కోరుతూ సోమవారం గీత కార్మిక సంఘం నాయకులు గంగాధర్ గౌడ్ ఆధ్వర్యంలో కార్మికులు బోధన్ ఆర్డీవో రాజాగౌడ్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ.. పసుపు వాగు వద్ద గల గీత కార్మిక సంఘానికి చెందిన 8 ఎకరాల 6 గంటల భూమిని ఇతరులు కబ్జా చేసుకుని తమ పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. దీనివల్ల కల్లుగీత కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని, కావున ప్రభుత్వం తక్షణమే ఈ కబ్జాను అడ్డుకుని గీత కార్మికులకు న్యాయం చేయాలని ఆర్డిఓ రాజాగౌడ్‌కు విన్నవించారు. కార్యక్రమంలో గీత కార్మిక నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కరాటే పల్లవి, కమల, గంగామణి, స్వామి గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, నారాయణగౌడ్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మకు ప్రత్యేక రైళ్లు

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కేంద్ర ప్రభుత్వం ములుగు జిల్లాలో జరుగుతున్న సమ్మక్క సారళమ్మ జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వరంగల్‌కు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద గిరిజనుల జాతరగా ప్రసిద్ధి చెందిన సమ్మక్క, సారళమ్మల జాతర దేశంలోనే కుంభమేళా తరువాత ఎక్కువ భక్తులు పాల్గొనే ఏకైక పండుగ అని పేర్కొన్నారు. నిజామాబాద్ నుంచి 21 నుంచి 24 వరకు ప్రత్యేక రైళ్లు ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పది విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు



ప్రశ్నపత్రాలను విడుదల చేస్తున్న ఎస్ఐ

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్షలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవార నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. పది తరగతి విద్యార్థుల ప్రతిభ వెలికి తీయడానికి ఎస్ఎఫ్ఐ ప్రయత్నం కృషి వెలకట్టలేనిదని వారిని అభినందించారు. విద్యార్థులలో భయాన్ని పోగొట్టి పరీక్షలు సజావుగా రాసేందుకు ప్రతిభ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం.హన్మంత్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు షేక్ ఫిర్దోస్, విలాస్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రత్యేక జ్యుడీషియల్ మేజిస్ట్రేట్, ద్వితీయ శ్రేణి న్యాయస్థానం కామారెడ్డి, కామారెడ్డి పట్టణ పోలీస్‌స్టేషన్‌కు సంబంధించి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో హనుమాన్ గల్లీకి చెందిన దోశల గోపాల్‌కు రెండు రోజుల జైలు శిక్ష విధించారు.

నాలేశ్వర్ పాఠశాలలో స్కూల్ బ్యాగులు పంపిణీ



నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని నాలేశ్వర్ ప్రభుత్వ పాఠశాలలో ఓఎన్జిసి ద్వారా సిఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా ఎడ్యుకేషనల్ డిస్కులతో కూడిన 284 స్కూల్ బ్యాగులను తాజా మాజీ సర్పంచ్ సరీన్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ధర్మపురి అరవింద్ కృషితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో మాట్లాడి ప్రత్యేక స్కూల్ బ్యాగుల పంపిణీకి కృషి చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు భూషణ్, శంకర్, గణేష్, దశరథ్, సాయి రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మేయర్‌ను కలిసిన అదనపు మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా బదిలీపై వచ్చిన శంకర్ నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా మేయర్ క్యాంప్ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి కలిశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగర మేయర్ మాట్లాడుతూ... నిజామాబాద్ అదనపు మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన శంకర్‌ను ఎప్పటికప్పుడు నిజామాబాద్ ప్రజలకు గల సమస్యలపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.

చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-మాక్లూర్

తండ్రి మందలించాడని మనస్తాపంతో యువకుడు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని బోర్గం (కే) గ్రామ శివారులోని చెరువులో గుర్తు తెలియని శవం సోమవారం లభ్యమైంది. పోలీసులు విచారణ చేపట్టగా మృతుడు నిజామాబాద్ లోని దుబ్బ ప్రాంతానికి చెందిన బందరి సుధాకర్(27)గా గుర్తించారు. మృతుడు తాగుడికి బానిస అయినందున తండ్రి ప్రతాప్ మందలించడంతో మనస్థాపానికి గురై ఈ నెల 10వన ఇంటి నుంచి వెళ్లిపోయాడు. మృతునిపై మూడవ టౌన్ పోలీసు స్టేషన్‌లో అదృశ్య కేసు నమోదు అయింది. తండ్రి ప్రతాప్ వచ్చి చూసి తన కుమారుడే నాని గుర్తు పట్టారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుదీర్ రావు తెలిపారు.

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్‌యూ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపల్ వేణుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ కళాశాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.నాగేష్, ఎండి. సలీం మాట్లాడుతూ.. గ్రంథాలయంలో విద్యార్థులకు సరిపడా పాఠ్యపుస్తకాలు, కాంపిటీటివ్ పుస్తకాలు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కళాశాలలో పీజీ, డిగ్రీకి సంబంధించిన ల్యాబ్, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పీజీ విద్యార్థులకు బోధించడానికి సరిపడా బోధకులు లేరని, పీజీ ప్రతి డిపార్ట్‌మెంట్లో పేపర్‌కు ఒకరు చొప్పున నియమించాలని డిమాండ్ చేశారు. గతంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు నేర్చుకోవడానికి స్పెషల్‌గా తరగతులు ఉండేవి.. కానీ ఇప్పుడు లేవనీ వాటిని పునరుద్ధరించాలని కోరారు. స్పోకెన్ ఇంగ్లీష్ స్పెషల్ తరగతులు మొదలుపెట్టి విద్యార్థులు ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడే విధంగా తయారు చేయాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల పిడిఎస్‌యూ సహాయ కార్యదర్శి ఎండి. నజీర్, కోశాధికారి అరుణ్, నాయకులు వర్ధన్, మంగ, పుష్ప,రాగవి, సోనీ తదితరులు పాల్గొన్నారు.

బోర్ మోటార్ ప్రారంభం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి జడ్పీటీసి గడ్డం సుమన రవిరెడ్డి జిల్లా పరిషత్ నిధులతో మండలంలోని చంద్రయాన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సామ్య నాయక్ తండాలోని అంగన్వాడీ కేంద్రం వద్ద వేసిన బోర్ మోటార్‌ను సోమవారం బీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. తాగునీటికి ఇబ్బందులు ఉన్నాయని జడ్పీ టీసి గడ్డం సుమన రవిరెడ్డికి విన్నవించిన వేంటనే లక్షా యాభై వేల రూపాయలను మంజూరు చేశారని వారన్నారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయించిన జడ్పీ టీసి కి వారు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంజీవ్ రెడ్డి, అరటి రఘు, తాజా మాజీ ఉప సర్పంచ్ ప్రకాష్, సిహెచ్ గంగా దాస్, గ్రామ శాఖ అధ్యక్షులు పోతున్న భూమయ్య, బీర్ సింగ్, హరిలాల్, బంతిలాల్, వసంత్, వెంగళ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

పిరమిడ్ ధ్యాన మందిర నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని శెట్పల్లి గ్రామంలో సోమవారం సాహస్రార్జున పిరమిడ్ ధ్యాన మందిరం నిర్మాణానికి భూమి పూజ చేశారు. పిఎస్ఎస్ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి సిద్దేశ్వర పిరమిడ్ చైర్మన్ తిరుమల గంగ రామ్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. శెట్పల్లి గ్రామంలోని శ్రీ పద్మ శ్రీనివాస్ దంపతుల ఇంటి వద్ద తమ కుమారుడు మిదిన్ చక్రవర్తి సహజ హితం కోసం చక్కని జ్ఞాన మందిరాన్ని నిర్మించడానికి కృషి చేయడంతో ఈ జ్ఞాన మందిర నిర్మాణానికి భూమి పూజ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నల్ల గంగారెడ్డి, అమరావతి శ్రీనివాస్, పెంబర్తి నారాయణ, మంచిర్యాల్ రాజేశ్వర్ రెడ్డి, అమృత రావు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్‌ను కలిసిన జెడ్పీ సీఈవో ఉష



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నూతనంగా బాధ్యతలు చేపట్టిన జెడ్పి సీఈఓ బి.ఉష సోమవారం జడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఐదుగురు బైండోవర్



తహసీల్దార్ ముందు యువకులను బైండోవర్ చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జక్రాన్‌పల్లి మండలం కేశ్‌పల్లి గ్రామానికి చెందిన ఐదుగురు యువకులను పోలీసులు తహసీల్దార్ ముందట సోమవారం బైండోవర్ చేశారు. మండలంలోని కేశ్‌పల్లి గ్రామంలో శివాజీ విగ్రహం ఏర్పాటుకు గ్రామపంచాయతీ పర్మిషన్ లేనందున ఎటువంటి అల్లర్లు జరిగిన ఐదుగురికి ఐదు లక్షల వరకు జరిమానా విధించడం జరుగుతుందని తహసీల్దార్ కిరణ్మయి తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉన్నందున దరఖాస్తుల పరిష్కారానికి అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 88 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తోపాటు ఆదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీపీఓ చక్రవర్తి తరుణ్ కుమార్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ప్రజావాణి వినతులపై తీసుకున్న చర్యల గురించి ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా సమాచారం తెలియజేస్తూ, ప్రజావాణి సైట్‌లో పూర్తి వివరాలు అప్లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ హాస్టల్లోని సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇంటిగ్రేటెడ్ హాస్టల్లోని సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో గల ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ స్కూల్ హాస్టల్ పరిసరాల నందు నిలిచి ఉంటున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో డిఆర్డిఏ పిడికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ స్కూల్ హాస్టల్, ఆనంద నిలయం, వికలాంగుల సంక్షేమ హాస్టల్, ఎస్సీ స్కూల్ హాస్టల్ ఒకే పరిసర ప్రాంతాల్లో ఉన్నాయన్నారు. 45 రోజుల నుండి డ్రైనేజీ సంబంధించి చెత్త అంతా హాస్టల్ ప్రాంగణంలో పేరుకుపోయి ఉండడం, దుర్వాసన రావడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హాస్టల్ వార్డెన్స్ కి ఫిర్యాదు చేస్తే తాత్కాలికంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించారే తప్ప పూర్తి స్థాయిలో కాలేదని అన్నారు. అలాగే లీక్ అవుతున్న డ్రైనేజీ వల్ల విద్యార్థులకు తరచు ఆరోగ్య సమస్యలు కూడా వస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే హాస్టల్ విద్యార్థులందరితో రాస్తారోకో కూడా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు వేణు, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఎన్ఎస్‌పి జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిజామాబాద్ జిల్లాకు చెందిన నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డితోపాటు ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎలాంటి సమస్యలున్న సీఎంకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి , ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజుకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు పాల్గొన్నారు.



భార్గవికి డాక్టరేట్ ప్రదానం



డాక్టరేట్‌ను అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ, వృక్షశాస్త్ర విభాగంలో రాసకట్ల భార్గవికి సోమవారం జరిగిన వైవా-వోక్ కార్యక్రమంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ పర్యవేక్షణలో భార్గవి "స్టడీస్ ఆన్ ఏ లేక్ ఆఫ్ నిజామాబాద్ డిస్ట్రిక్ట్ ఇన్ తెలంగాణ విత్ రిఫరెన్స్ టు సీజనల్ వేరియేషన్ ఆఫ్ ఫైటో ప్లాంక్ టాన్ కమ్యూనిటీ" అనే అంశం పై పరిశోధక గ్రంథాన్ని తెలంగాణ యూనివర్సిటీకి సమర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్‌కు చెందిన బాటనీ విభాగం ప్రొఫెసర్ కే.శైలజ ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా వ్యవహరించారు. కాగా భార్గవి తన పరిశోధనలో నిజామాబాద్ జిల్లాలోని రామడుగు ప్రాజెక్ట్ లో పెరుగుతున్న శైవలాలపై తన పరిశోధనలు కొనసాగించారు. పరిశోధనలో వివిధ రకాలైన శైవలాలు మానవ అభివృద్ధికి దోహదపడతాయని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం,యాదగిరి భార్గవిని అభినందించారు. కార్యక్రమంలో బివోఎస్ ప్రొఫెసర్ విద్యావర్ధిని, డాక్టర్. ఎంఎ. హలీమ్ ఖాన్, డాక్టర్ దేవరాజు శ్రీనివాస్, డాక్టర్ వి. జలంధర్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రోత్సాహకాలు అందిస్తాం

- ఏపీఎం మాణిక్యం



న్యూ ఎంటర్‌ప్రైజెస్ షాపును ప్రారంభిస్తున్న ఏపీఎం

నవతెలంగాణ-నందిపేట్

మండలంలోని వెల్మల్ గ్రామంలో న్యూ ఎంటర్‌ప్రైజెస్ షాప్‌ను ఏపీఎం మాణిక్యం సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. షాపు యాజమానురాలు దీక్ష సంఘం సభ్యురాలు గదారి సువర్ణలింగం కు షాప్ ద్వారా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటు మరిన్ని గ్రామ ప్రజల అవసరాలను తీర్చాలన్నారు. ప్రభుత్వం ద్వారా అర్హులైన వారికి ఉపాధి పొందేందుకు తగిన రుణాలను అందిస్తూ ప్రోత్సాహం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ రమేష్, సీసీ వెంకటేశ్వరరావు, గ్రామ సంఘం మహిళా అధ్యక్షురాలు పర్ష గంగామణి, సిఏ సౌందర్య, స్థానికులు ముత్యం, సురేష్, సంగెం అరుణ్, సుమన్ పాల్గొన్నారు.

నేడు జిల్లాస్థాయి సైన్స్ ప్రతిభ పరీక్షలు

నవతెలంగాణ-ఆర్మూర్

ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్, తెలంగాణ బయోసైన్స్ టీచర్స్ ఫోరం వారి సారథ్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని నేడు జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్ష జిల్లా కేంద్రంలోని శంకర్ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివప్రసాద్, రఘునాథ్, శేఖర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలోని 33 మండలాలకు ఈనెల 17న మండల స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలు నిర్వహించినట్లు, విద్యార్థులకు నేడు జిల్లా కేంద్రంలోని శంకర్ భవన్‌కు రావాలని కోరారు. జిల్లా స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో ఎంపికైన ముగ్గురు విద్యార్థులకు ఈనెల 24 న రాష్ట్ర స్థాయిలో జరిగే పరీక్షల్లో పాల్గొంటారని తెలిపారు.

వర్సిటీ గిరిజన శక్తి నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూని వర్సిటీ గిరిజన శక్తి నూతన కమిటీ ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా ఎన్. శ్రీను రాథోడ్, వైస్ ప్రెసిడెంట్‌గా కె. సంజయ్ భట్టు, సెక్రెటరీగా సంతోష్ నియమితులయ్యారు. సంఘం రాష్ట్రా అధ్యక్షులు కోర్ర శరత్ నాయక్ నాయకత్వంలో సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యునివర్సి గిరిజన శక్తి అధ్యక్షుడు ఎన్.శ్రీను రాథోడ్ మాట్లాడుతూ యూని వర్సిటీలోని సమస్యల పై నిరంతరం పోరాటం చేయటానికి సిద్ధంగా ఉన్నామని, అదికారులు సమస్యలను పరిష్కరించే విధంగా చొరవ చూపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శివ నాయక్, శ్రీకాంత్ నాయక్, హరి నాయక్, ప్రకాష్ నాయక్, ఆకాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ సీఈవోను కలిసిన ఎంపిడిఓలు



మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వివిధ జిల్లాల నుండి బదిలీపై వచ్చి వివిధ మండలాల ఎంపిడిఓలు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం జెడ్పి కార్యాలయంలో జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, జెడ్పీ సీఈఓ ఉషాని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం 15వ ఆర్థిక సంఘం 2024-25 పనుల ప్రణాళికలు తయారుచేసి ఆన్లైన్‌లో నమోదు చేయు విషయమై, ఎంపీడీఓ లతో సమావేశం నిర్వహించారు.

మార్కండేయ మాలధారణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మార్కండే టెంపుల్ లో సోమవారం మార్కండేయ మాలధారణ నగరం లోని పద్మశాల సంఘం అధ్యక్షులు గుజ్జేటి వెంకట నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మాలలో 11 రోజులు పాటు ఉంటారని అన్నారు. నగర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య , మార్కండేయ టెంపుల్ చైర్మన్ దేవదాస్, నగర పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి దాసరి గుండయ్య, తర్ప నెం 03 అధ్యక్షులు కొండ వెంకటేష్, 16వ తర్ప అధ్యక్షులు అవధూత రాములు, గాలిపెల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవాగు, కప్పలవాగులో నీళ్లు వదలాలి

- బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి
- రైతుల తరపున అధికారులకు లేఖ

నవతెలంగాణ-భీంగల్‌రూరల్

బాల్కొండ నియోజకవర్గంలోని కప్పల వాగు, పెద్దవాగు పరివాహక ప్రాంత రైతుల కోరిక మేరకు ప్యాకేజ్ 2 1 ద్వారా మెంట్రాజ్ పల్లి పంపు హౌజ్ నుండి వదలాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అధికారులను ఫోన్ లో కోరారు. సోమవారం ఆయన ఈ విషయమై సీఈ మధుసూదన్ రావు, ఈఈ భాను ప్రకాష్ లతో ఫోన్ మాట్లాడిన ప్రశాంత్ రెడ్డి పెద్దవాగు లోని చింతలూర్ అవుట్ లెట్, కప్పుల వాగు లోని బడా భీంగల్ అవుట్ లెట్ పాయింట్ల నుండి పెద్దవాగు కప్పుల వాగులో నీళ్లు వదలాలన్నారు.రోజు రెండు వాగులలో 300 క్యూసెక్కుల చొప్పున ఈ నెల 21 నుండి 10 రోజుల పాటు నీళ్లు వదిలి కప్పల వాగు, పెద్దవాగు లు నింపాలని సూచించారు. రెండు వాగులను నింపినట్లైతే ఈ వాగులకు ఇరువైపులా ఉన్న బోర్లలో నీళ్లు చేరి వాగు పరివాహక రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు.వెంటనే నీళ్లు విడుదల చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా రైతుల తరపున నీళ్లు విడుదల చేయాలని కోరుతూ ఇరిగేషన్ అధికారులకు లేఖ రాశారు.

ప్రథమ బహుమతి గెలుచుకున్న పడగల్ కబడ్డీ టీం

నవతెలంగాణ- (వేల్పూర్)ఆర్మూర్

మండలంలోని పడగల్ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఇన్విటే షనల్ సీనియర్ కబడ్డి టోర్నమెంట్ మ్యాచ్ ఆదివారం రాత్రి ముగిసింది. ఫైనల్ పోటీలో పడగల్- కొత్తపల్లి పోటీపడ్డాయి. ఈ పోటీల్లో పడగల్ ప్రథమ బహుమతి కప్, 20వేల నగదు గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతి కొత్తపల్లి కప్పుతోపాటు పదివేల నగదు గెలుచుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహక సభ్యులు తలారి సందీప్, జక్కుల శంకర్, గైని దాస్, బేగరి చోచి, తలారి శశిరాజ్, తలారి విజయ్ కుమార్, గైన సుమన్, గైని శేఖర్, గోలి లాజర్, ఇట్టి టోర్నమెంట్ విజయవంతం చేయడానికి సహకరించిన వారందరికీ అంబేద్కర్ యూత్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాజీ ఎంపీపీని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మాజీ ఎంపీపీ అధ్యక్షురాలు, కొన సముందర్ మాజీ సర్పంచ్ గుడిసె అంజమ్మను సోమవారం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల అంజమ్మ తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్,

బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజాగౌడ్, బద్దం రాజేశ్వర్, అహ్మద్ హుస్సేన్, సంత రాజేశ్వర్, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT KAMAREDDY.
O.S.No. 1 of 2024

Between:
Yogu Rekha Pusa Laxmi.
...Petitioner.
And
The Branch Manager, State Bank of India Branch Sircilla Road, Kamareddy. and others.
...Respondents

To,
whom so ever it may concern.

That in the above case, the petitioner filed a petition before the Hon'ble Court for grant of Succession Certificate for receving the amount of Rs.66,735.71 from the Respondent No.1.

Take notice that the above case is posted on 11-3-2024 for appearance whoever has any legal rights or interest in the case may appear before the Hon'ble Court at 10.30A.M., on **11-3-2024** in person or through Advocate to contest the case, failing which the matter will be heard and decide in Ex-parte.

//BY ORDER OF THE COURT//
S. GOVERDHAN,
Advocate, Kamareddy.
Cell: 9440029604

IN THE COURT OF THE CHAIRMAN MOTOR VEHICLE ACCIDENT CLAIMS TRIBUNAL CUM III ADDL DISTRICT JUDGE AT: ADILABAD
O.P.NO. 103 OF 2022

BETWEEN:-
Yag Thripathi & another (Minors) Under Guardian of Sandeep Devideen Tripathi
...Petitioners
And
Allakonda Chinna Poshetty @ Poshetty and others
...Respondents

To
Shaik Dawood S/o. Sarvar, Age: Major, Occ: Owner of Lorry bearing No. AP-25-W-1866, R/o. H.No.6-3-184, Gole Hanuman Temple Area, Nizamabad.
(Respondent No. 2)

It is bring to your notice that a case is pending before the Hon'ble **Chairman MACT cum III Addl District Judge (Family Judge) At: Adilabad** filed under MV Act for compensation on account of death of father of petitioner No.1 & 2, due to rash and negligent driving of your driver the Respondent No.1 herein and the matter is posted for your/Respondent No. 2 appearance on **Dt: 27/02/2024**. Hence you are hereby directed to appear before the above said Hon'ble Court on the above mentioned date at 10-30 a.m. either in person or through an advocate, otherwise the said matter will be decided in your absence as per law.

(BY THE ORDER OF THE COURT)
Sd/-
G. CHANDRA MOHAN
ADVOCATE ADILABAD
Cell:9059117195
9440157978

AUCTION NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT BODHAN
E.P.No. 5 OF 2020
IN
O.S.No 9 OF 2016

Between:
Sri. Pavuluri Subba Rao S/o. Late Pavului Nagaiah, aged about 66 years. Ooc: Rtd employee, R/o H. No. 1-2-851/1, Rakasipet Bodhan Town and Mandal, Nizamabad, District.
AND
Sri. Mohd. Sirajuddin S/o Md. Naseeruddin, age about 60 years, occ: Rtd. Employee, R/o H.No. M.I.G 04 (H.No.4-3-290, Shakamagar, Bodhan Town and Mandal, Dist. Nizamabad.

To,
The General Public

The Above E.P. is filed by the DHR for recovery of E.P. Amount against above JDR, as the J.D.R. failed to pay the E.P. amount to the DHR, as such the Hon'ble court is ordered to sell the below mentioned Schedule property of the J.D.R. in the Public Auction which will be held on **19-03-2024 at 10:30Am.**

Anybody is interested to purchase the below mentioned property may participate in the public auction which will be held on **19-03-2024 at 10:30Am,** at the premises of Sr. C.J. Court Bodhan and purchase the property, as per the conditions of the court.

Description of the Schedule Property
The quarter No TRT 227, and the House Municipal door No 4-3-163, Situated at N.S.L. Colony, Shakarnagar, Bodhan town and Mandal, Dist. Nizamabad, T.S.

bounded by
East: Quarter TRT, No 221
West: 20' wide road.
North: Quarter No. TRT 228
South: Quarter No. TRT 226
DHR Value of Rs **10 Lakhs.**

//By Order of the Court//
K. Dattatri Rao
Advocate-Bodhan.
Dist. Nizamabad.
Cell No. 9440719907

నవతెలంగాణ
3
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com

వదలపర్తిలో ఉచిత కంటి వైద్య శిబిరం



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని వదలపర్తి గ్రామంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ సుజన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా 61 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, అందులో 11 మందికి మోతిబిందు ఉన్నట్టు గుర్తించినట్లు చెప్పారు. మోతిబిందు ఉన్నవారికి లయన్స్ కంటి ఆసుపత్రి బాన్సువాడ ఆధ్వర్యంలో ఆపరేషన్ చేయడానికి సిఫారసు చేసినట్లు ఆయన తెలిపారు. 14 మందికి చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట కంటి వైద్య నిపుణులు హరి కిషన్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోకు సన్మానం



నవతెలంగాణ-మద్నూర్

మండల ఎంపీడీవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మద్నూర్ మండలంలోని మేనూర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా విధులు చేపట్టగా నూతన ఎంపీడీవోకు గ్రామ తాజా మాజీ సర్పంచ్ విట్టల్, తాజా మాజీ ఉపసర్పంచ్ మోహన్, గ్రామ కార్యదర్శి సురేష్, గ్రామపెద్దలు, గ్రామస్తులు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో విధుల్లో చేరడం గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.



ఎడపల్లి: ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణకు హాజరైన ఎంపీ అరవింద్



పెద్దకొడప్‌గల్‌లో...



మద్నూర్ : శివాజీ చిత్రపటానికి నివాళి

ఆదర్శప్రాయుడు.. ఛత్రపతి శివాజీ

- ఘనంగా జయంతి వేడుకలు
- ఆయన విగ్రహానికి, చిత్రపటానికి నివాళి
- పలుచోట్ల ఛత్రపతి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శప్రాయుడని పలువురు అన్నారు. సోమవారం ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బోధన్ : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శివసేన జిల్లా అధ్యక్షులు పసులేటి గోపి కిషన్ ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని సోమవారం బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మావతి, ఫసులేటి గోపి కిషన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి మాట్లాడుతూ.. బోధన్ ప్రజలకు ఛత్రపతి శివాజీ 394వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. హిందూ సామ్రాజ్య స్థాపన కోసం ఛత్రపతి శివాజీ ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన సూచించిన బాటలో యువత ముందుకు సాగాలని ఆమె అన్నారు. అనంతరం శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిట్ల కృష్ణ స్వామి హాజరయ్యారు. హనుమాన్ మందిర అర్చకులు ప్రవీణ్ మహారాజ్, కౌన్సిలర్ శరత్‌రెడ్డి, బోధన్ పట్టణ శివసేన అధ్యక్షులు ఎనుగంటి గౌతం గౌడ్, ప్రధాన కార్యదర్శి బండారుపల్లి రవి కిరణ్, ఉపాధ్యక్షులు మధు బాబు, శివసేన సీనియర్ నాయకులు భూమన్న, ప్రీతం, బిల్లా విజయ్, శ్రీను, రాజు, శ్రీకాంత్, రాజు, భారతీయ విద్యార్థి సేన నిజామాబాద్ జిల్లా కో కన్వీనర్ చింతకుల లోకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సాలూర మండలంలో..

మండలంలోని సాలూరా, ఖజాపూర్ గ్రామాలలో యువకులు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జయంతి సందర్భంగా చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు.

సదాశివనగర్ : మండలంలోని ప్రతి గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలదండలు వేసి నివాలర్పించారు. తిమ్మోజివాడి గ్రామంలో ఛత్రపతి శివాజీ జెండాను ఆవిష్కరించారు. డి.జెలతో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. టపాసులు కాల్చారు. అనంతరం మీఠాయిలు పంపిణీ చేశారు. పద్మాజివాడి, లింగంపల్లి, భూంపల్లి, తిమ్మోజివాడి తదితర గ్రామాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఎడపల్లి : నేటి యువత హిందూ సామ్రాట్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజును ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలోని అంబం (వై) గ్రామంలో నూతనంగా శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, సంగం, బక్క లక్ష్మణ్, వెంకటేశం, కురుమె పెద్ద మల్లయ్య, నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ధైర్యానికి మారుపేరు శివాజీ..

గాంధారి : మండల కేంద్రంతో పాటు, మండలంలోని వివిధ గ్రామాల్లో, తండాల్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బండిరాజు మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ మండల ఉపాధ్యక్షులు తాటిపాముల సత్యం, యూత్ మండల ప్రధాన కార్యదర్శి పనికంటి నవీన్, యూత్ మండలాధ్యక్షుడు సిందే నితీన్, బీసీ నాయకులు శ్రీకాంత్, మహేందర్, యాదవ్ సురేష్, మహదేవ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో గల ఛత్రపతి విగ్రహం వద్ద శివాజీ జయంతి సందర్భంగా జడ్పిటిసి తీగల తిర్మల్‌గౌడ్, శివాజీ సేవాదళ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్ మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ ఆశయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ సేవాదళ్ అధ్యక్షులు బాపురెడ్డి, ఎంపీపీ శారద, ఎంపీటీసీలు శంకర్, కడారి రమేష్, నాయకులు కుంచాల శేఖర్, నల్లపు శ్రీనివాస్, గజవాడ శ్రీకాంత్, బొమ్మెర శ్రీనివాస్, అనంతరెడ్డి, యువకులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండలంలోని పలుగ్రామాల్లో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడలి వద్ద జెండా ఆవిష్కరించి గ్రామ వీధుల్లో భారీ బైక్‌ర్యాలీ, శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భగా పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్, హనుమాన్ సేవాసమితి, విశ్వహిందూ పరిషత్, కార్యకర్తలు ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, ఎస్సై కోనారెడ్డి, సొసైటీ డైరెక్టర్ సాయగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

రెంజల్ : మండల కేంద్రంలో శివాజీ జయంతి



సదాశివనగర్ : ఛత్రపతి శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పలువురు

ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, చందూరు సంతోష్, కురుమే శ్రీనివాస్, చుక్క రాజుగౌడ్, క్రాంతి, సతీష్, ఈర్ల రాజు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

బోర్గం గ్రామంలో శివాజీ జయంతి..

మండలంలోని బోర్గం గ్రామంలో జయంతి ఉత్సవాలను బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్ స్థానిక యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు హనుమంత్‌రెడ్డి, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

రెంజల్ : మండలంలోని వీరన్నగుట్ట గ్రామ చౌరస్తాలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు గ్రామపెద్దలు సోమవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ బైండ్ల రాజు, ఇబ్రహీం, అజ్మత్, చింతపండు రాయనర్స్, ఎత్తారి సాయిలు, మాజీ సర్పంచ్ వినోద్ కుమార్, గుంజే గంగాధర్, బాలకృష్ణ, హుస్సేన్, సిరివేణి శంకర్, డీజే రాజేందర్, అభినయ్‌గౌడ్, బుడ్డు సాయిబాబా, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని మేనూరు గ్రామంలో ఆ గ్రామ ఎంపీటీసీ మందాకిని శ్రీనివాస్‌గౌడ్ శివాజీ చిత్రపటానికి నివాళులర్పించి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప మహనీయుడని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు.

కామారెడ్డి : బహుజన చక్రవర్తి, మరాఠా సామ్రాట్, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మహనీయులు శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇంటర్నేషనల్ హెూటల్ పక్కన గల శివాజీ విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామిని నేత మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ మహారాజ్ బహుజన చక్రవర్తి అని, పరమతసహనం పాటించి, మహిళల పట్ల గౌరవ భావంతో వ్యవహరించి, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మహనీయులు అని, కుల మతాలకు అతీతమైన గొప్ప వ్యక్తి అని, మాతృభూమి సేవకై దేశ సేవను ప్రామాణికంగా తీసుకొని తన మంత్రివర్గంలో ఉన్న ఎనిమిది మంత్రి పదవులను వివిధ కులాలు, వివిధ మతాల వారికి కేటాయించి అన్ని కులమతాలను సమానంగా చూశారన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి పోషవ్వ, జిల్లా కార్యదర్శులు ఇంజమూరి శ్రీనివాస్, బండి రాజు, సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి: మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ముఖ్య అతిథిగా ఆయరయ్యారు. శివాజీ విగ్రహ ఆవిష్కరణ అనంతరం మాట్లాడారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ



విద్యార్థులకు బ్యాగులు అందజేసిన ఎంఈవో

నవతెలంగాణ-బోధన్/రెంజల్

మున్సిపల్ పరిధిలోని నర్సాపూర్‌లో విద్యార్థులకు ఎన్జీవో సభ్యులు విద్యార్థులకు సోమవారం స్కూల్ బ్యాగులను ఎంఈఓ నాగనాథ్ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగనాథ్ మాట్లాడుతూ.. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఓఎన్‌జిసి స్వచ్ఛంద సంస్థ సిబ్బంది విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. యువత సమాజసేవలో భాగస్వాములు కావాలని అయితేనే సమాజం బాగుపడుతుందని ఆయన సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం ఆరిఫోద్దీన్, పీఆర్టీయూ ప్రెసిడెంట్ ఖైరాన్‌సాబ్, గ్రామపెద్దలు బండి సలీం, గ్రామ యువకులు జాదవ్, ప్రవీణ్‌నాయక్, కన్నడి ప్రవీణ్, నామాల రాఖేష్, మహేష్, సజ్జు, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని నీలా ప్రభుత్వ పాఠశాలలో ఓఎన్జిసి ఆధ్వర్యంలో 200 స్కూలు బ్యాగులను పంపిణీ చేసినట్లు మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఖ్యాతం యోగేష్ తెలిపారు. నీలా పాఠశాలకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో మాట్లాడి ఎంతగానో కృషి చేసిన ధర్మపురి అరవింద్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈ.శంకర్, తాహెర్, గ్రామ యువకులు బండారి రవి, శివకుమార్, ఆంజనేయులు, అశోక్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలను లక్షాధికారులుగా చేయడమే లక్ష్యం

- డీపీఎం రమేష్‌బాబు



మాట్లాడుతున్న డీపీఎం రమేష్‌బాబు

నవతెలంగాణ-లింగంపేట్

మహిళలను లక్షాధికారులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని డిపిఎం రమేష్ బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఇందిరాక్రాంతి పథం కార్యాలయంలో లింగంపేట్, నాగిరెడ్డిపేట్ మండలాలకు చెందిన సంఘాల సభ్యులకు, సీసీ, సీఏలకు జీవనోపాధిపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా మొదటి మాట్లాడుతూ.. సంఘాల మహిళలను లక్షాధికారులను చేయడంలో భాగంగా ప్రతి సంఘం మహిళకు జీవనోపాధులను కల్పించాలని అన్నారు. మహిళలు వ్యాపార రంగాల్లో పురుషులతో పోటీ పడాలని ఆయన సూచించారు. దీంతో మహిళా సాధికారత సాధించవచ్చునని తెలిపారు. అందులో భాగంగా చేపల పెంపకం, గేదెల పెంపకం, డైరీ, తేనెటీగల పెంపకం, కూరగాయల పెంపకం, సోలార్, టైలర్ షాప్స్, పండ్ల అమ్మకం, కిరాణా దుకాణాలు, జనరల్ స్టోర్స్, వస్త్ర దుకాణాలు, ఎంబ్రాయిడరీ, పుట్ట గొడుగుల పెంపకం, పండల్స్ మొదలగు వ్యాపారాల ద్వారా ఒక సంవత్సరానికి రూ.లక్ష అదనపు ఆదాయం కలిపించే విధంగా చేయాలని ఆయన సూచించారు. మహిళా సంఘాలు సాధరికత కోసం జీవనోపాధిలో భాగంగా వ్యాపారాలపై ఆసక్తి చూపాలన్నారు. కలిసికట్టుగా పనిచేస్తే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో డిపిఎం రమేష్‌బాబు, ఏపిఎంలు శ్రీనివాస్, జగదీష్‌కుమార్, సీసీలు పాల్గొన్నారు.

సదాశివనగర్ తహసీల్దార్‌గా గంగాసాగర్



నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ తహసీల్దార్‌గా గంగాసాగర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన జుక్కల్ మండలం నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన ఆర్.హిమబిందు జుక్కల్ మండలానికి బదిలీపై వెళ్లారు.

ఉపాధ్యాయులకు బదిలీలు తప్పవు

- ఎంఈఓ రామారావు



సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-ఎడపల్లి

ఉపాధ్యాయులకు బదిలీలు తప్పవని ఎడపల్లి మండల విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. సోమవారం మంగళ్‌పాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న తాజా మాజీ సర్పంచ్ బట్టు హనుమాన్లు అన్నారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పాఠశాలలో ఘనంగా సన్మానించి సత్కరించారు. మంగళ్‌పాడ్ సర్పంచ్ బట్టు హనుమాన్లు మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గారావు, అఖిలదిన్, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శారద, రాములు, తాజా మాజీ సర్పంచ్ బట్టు హనుమాన్లు‌దితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు అందేలా పనిచేయాలి

- ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

నవతెలంగాణ-పిట్లం

సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు పనిచేయాలని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కులాంతర వివాహాల చెక్కులను జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. అమలు చేస్తున్న కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కాగా సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో శాఖా పరమైన అంశాల గురించి చర్చించారు. అనంతరం నియోజకవర్గంలోని సుల్తాన్‌పేట్ సంధ్యారాణి, గోల్కొండ భువన, గడ్డమీది రజితలు కులాంతర వివాహాలు చేసుకున్న సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ (సోషల్ వెల్ఫేర్) నుంచి ఒక్కొక్క జంటకు విడుదలైన రూ.2.50లక్షల చెక్కులను అందజేశారు. జిల్లా



చెక్కును అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

సాంఘిక సంక్షేమ అధికారిని రజిత, జిల్లా సోషల్‌వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి లియో సిబ్బందితో కలిసి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్‌రెడ్డి, జంబిగే హన్మాండ్లు, బొడ్ల రాజు, శ్రీనివాస్‌రెడ్డి, దయానంద్, వెంకట్‌రెడ్డి, సూరత్‌రెడ్డి, చింతల సాయిరెడ్డి, మారెడ్డి కృష్ణారెడ్డి, కుమ్మరి రాములు, చిప్పశివ, మారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బుర్రం బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శంగా తీసుకోవాలి..

యువత ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో నేషనల్ హైవే బైపాస్ అండర్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ యావత్ దేశప్రజలకు ఆదర్శప్రాయుడని, ఆయన అనుసరించిన పరిపాలన విధానాలు, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శ ప్రాయమన్నారు. శివాజీ తన పరిపాలనలో లౌకిక వాదానికి పెద్దపీట వేశారని గుర్తుచేశారు. అనంతరం ఎమ్మెల్యే రాంపూర్, కుర్తి గేట్‌న గల శ్రీ సాయి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శివుని విగ్రహం వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్, ప్రతిపక్ష నాయకులు, విగ్రహ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు లైబ్రరీ పుస్తకాలు అందజేత



పుస్తకాలను అందజేస్తున్న విద్యాధికారి

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని వివిధ పాఠశాలలకు సోమవారం లైబ్రరీ పుస్తకాలను మండల విద్యాధికారి యోసేఫ్ ఆయా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్‌తో పాటు, వివిధ అంశాలపై అవగాహన రావడానికి ఈ పుస్తకాలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు మహమ్మద్, సురేఖ, యుగేందర్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

- రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ నాగరాజ్ గౌడ్

నవతెలంగాణ-దోమకొండ

ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ నాగరాజ్ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 79 మంది విద్యార్థినులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థినీలకు పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. భయం వీడనాడి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని, అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే సాధన అవసరమన్నారు. విద్యార్థి దశలో పదవ తరగతి పరీక్షలు మొదటి మెట్టని, ఓ మలుపు లాంటిదని, శ్రద్ధగా చదివి పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన అన్నారు. అటు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు, జన్మనిచ్చిన తలిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. రెడ్‌క్రాస్ డివిజన్ ఎంసీ మెంబర్ దాత కంది వినోద్ కుమార్ సహకారంతో వీటిని అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివరాం, డివిజన్ వైస్ చైర్మన్ పున్న లక్ష్మణ్, వైస్ ప్రిన్సిపాల్ సర్దలత, డివిజన్ ఎంసీ మెంబర్ వినోద్ కుమార్, ఉపాధ్యాయురాళ్లు స్వాతి, రజిత, అలేఖ్య పాల్గొన్నారు.



నవతెలంగాణ
4
నిజామాబాద్
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com

సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-ఎర్గట్ల

మండలంలోని దోంచంద, గుమ్మిర్యాల్, నాగేంద్ర నగర్, తాళ్ళ రాంపూర్, తడపాకల్ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మండల వైద్యాధికారిని ప్రసన్న ప్రియ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. త్వరలో జరిగే పదవ తరగతి పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు మెళకువలు తెలుపుతూ... పరీక్షల పట్ల భయం వీడనాడాలని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ ఆకుల మారుతి,వైద్య బృందం శ్యామల, వీణ, వంశీ, ఆశాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ప్రసన్న ప్రియ

రాష్ట్రస్థాయి శిక్షణ, విజ్ఞాన యాత్రకు వెళ్లిన మండల రైతులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో ఈనెల 18న రాజేంద్రనగర్ హైదరాబాద్‌లోని పిజెపి ఎస్ఏయుకు జక్రాన్ పల్లి మండల రైతులు వెళ్లారు. వ్యవసాయ శాఖ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లాలోని రైతులందరిని ఒకబస్సు ద్వారా రాష్ట్రస్థాయి శిక్షణ, విజ్ఞాన యాత్రకు వ్యవసాయ అధికారులు పంపించారు. మండలంలోని లక్ష్మాపూర్, నల్లగుట్ట తండా, చింతలూరు, జక్రాన్ పల్లి గ్రామాలకు చెందిన రైతులను వ్యవసాయ అధికారులు రాష్ట్ర స్థాయి శిక్షణ, విజ్ఞాన యాత్రకు పంపించారు.



తాళ్ళరాంపూర్ సొసైటీ ఫంక్షన్ హాల్‌కు రీటెండర్

నవతెలంగాణ-ఎర్గట్ల

తాళ్ళ రాంపూర్ సొసైటీ ఫంక్షన్ హల్‌ను టెండర్ ద్వారా ఇంతకు ముందు అమ్మకానికి పెట్టిన విషయం తెలిసిందే. ఇది కొనడానికి గతంలో ఎవరు ముందుకు రాకపోవడంతో జిల్లా సహకార అధికారి ఈ నెల 19న సోమవారం మరోసారి రీటెండర్ పెడుతున్నామని ప్రకటించారు. సొసైటీ ఫంక్షన్ హల్‌ను ఆసక్తిగలవారు కొనుగోలు చేయాలని తెలిపారు. జిల్లా సొసైటీ అధికారి ఎన్. శ్రీనివాస రావ్‌ను జిల్లా సహకార కార్యాలయంలో ఈ నెల 20 నుండి 29 లోపు సంప్రదించి ఆన్లైన్ టెండర్‌లో పాల్గొనవచ్చని తాళ్ళ రాంపూర్ సొసైటీ చైర్మన్ పెద్ద కాపుల శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మానిక్ బండారు గ్రామానికి చెందిన అవంతి (21) చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నిజామాబాద్‌లోని ప్రయివేట్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ ఉండేది. ఓ రిపోర్ట్‌లో తప్పుడు రిపోర్ట్ ఇవ్వడంతో 15 రోజుల క్రితం ఆసుపత్రి వారు విధుల నుంచి తొలగించారు. అప్పటి నుంచి మనస్థాపానికి గురై ఈనెల 17న ఎలుకల మందు తాగింది. స్థానికులు, కుటుంబీకులు గమనించి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందింది. మృతురాలి తండ్రి అమర్నాథ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


యువతి మృతదేహం

టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గైని గంగారాం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా గైని గంగారాంను నియమించారు. తెలంగాణ ఉద్యమంలో జిల్లా జేఏసీ నాయకుడిగా, టీఎన్జీవోస్ ఆధ్వ ర్యంలో ఉద్యమాన్ని ముందుండి నడిపించిన గైనిగంగారాం జిల్లా అధ్యక్షునిగా పనిచేశారు. ఆయన్ను గుర్తించి టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యాక్షునిగా నియమించి సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ నియామక పత్రాన్ని అందజేశారు.



కరాటే పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థి


విద్యార్థిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కరాటే పోటీలలో గోల్డ్ మెడల్ సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు వినోద్ తెలిపారు. ఈనెల 2, 3, 4 తేదీల్లో విశాఖపట్నంలో రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఏడవ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ పోటీలలో వివిధ రాష్ట్రాల నుండి 3000మంది విద్యార్థులు పాల్గొనగా పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థిని ప్రణతి అండర్-12 కేటగిరిలో కాటాస్, స్పారింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. అండర్-14 కేటగిరీలో అంజలి పతకం సాధించి నట్లు తెలిపారు. వీరిని అధ్యాపకులు సోమవారం అభినందించారు.

ఫాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్‌గా కరిమిండ్ల లావణ్య

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ తెలుగు అధ్యయనశాఖ ప్రొఫెసర్ కరిమిండ్ల లావణ్యకు ఫాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్‌గా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ బుర్ర వెంకటేశం ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ప్రొఫెసర్ లావణ్య బాలికల వసతి గృహ వార్డెన్‌గా, పరీక్షల అదనపు కంట్రోలర్ గా,ఉమెన్ సెల్ డైరెక్టర్‌గా, పబ్లికేషన్ సెల్ కో-ఆర్డినేటర్‌గా, దక్షిణ ప్రాంగణం ప్రిన్సిపాల్‌గా, తెలుగు అధ్యయన శాఖ అధ్యక్షులుగా, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా పదవులను చేపట్టారు. డీన్‌గా బాధ్యతలు తీసుకున్న లావణ్యను అధ్యాపకులు, అధ్యాపకేతరులు అభినందించారు.


నియామకపత్రం అందుకుంటున్న లావణ్య

ఖిల్లా రామాలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

చారిత్రాత్మక నిలయమైన దీక్షానగరం డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో సీతారామ చంద్రస్వామి తిరుకళ్యాణోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మాఘశుద్ధ ఏకాదశి సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు సుమిత్ శర్మ దేష్పాండే అద్వర్యలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గజవాడ రాందాస్ గుప్తా, ఆలయకమిటీ చైర్మన్ జంగం శాంతయ్య, డైరక్టర్లు గడ్డం నర్సారెడ్డి, సున్నం పోశెట్టి, సూర మాధురి, ఆసది జితేందర్, వీడీసీ సభ్యులు వారాల సాయిలు, తోట చిన్న సాయిలు, మాజీ సొసైటీ గజవాడ జైపాల్, మాజీ సర్పంచ్ బూస సుదర్శన్, ఏజీ దాస్, గడ్డం రాధకిష్టారెడ్డి, శేరు లింగం, సంగు సాగర్, తదితరులు పాల్గొన్నారు.

ధైర్యానికి, పోరాటానికి మారుపేరు.. ఛత్రపతి శివాజీ మహారాజ్

- బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి
- ఉప్లూర్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ
- ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో యువత నడవాలి : మేయర్
- ఛత్రపతి విగ్రహానికి నివాళి

నవతెలంగాణ-విలేకరులు

కమ్మర్‌పల్లి:ఛత్రపతి శివాజీ మహారాజ్ అంటే ధైర్యానికి, పోరాటానికి, వీరత్వానికి మారుపేరు అని రాష్ట్ర మాజీ మంత్రి, బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని ఉప్లూర్ గ్రామంలో విగ్రహ దాత వేముల ప్రశాంత్ రెడ్డి అందించిన ఆర్థిక సహాయంతో అవారి పటేల్ సంఘం సభ్యులు, గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా విగ్రహాన్ని ఆవిష్కరించి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... మొఘలులు భారతదేశాన్ని ఆక్రమించుకుంటూ సామ్రాజ విస్తరణ చేస్తున్న సమయంలో వారితో వీరోచితంగా పోరాడి యుద్ధం చేసిన వ్యక్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 50 సంవత్సరాలు జీవిస్తే 27 సంవత్సరాలు మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా యుద్ధాలు చేసి 300 కోటలు జయించిన మహావీరుడు అని కొనియాడారు. శివాజీ మంచి లౌకిక పాలకుడని, ప్రజలందరినీ సమానంగా చూసిన గొప్ప వ్యక్తి అన్నారు. అనంతరం గ్రామస్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు అనిల్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వారి మురళి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బద్దం రమేష్ రెడ్డి, నాయకులు అవారి గంగారెడ్డి, వారి పటేల్ సంఘం సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ:ఛత్రపతి శివాజీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నీలం రామచంద్ర భవన్‌లో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆకుల పాపయ్య మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ రాజరిక పద్ధతులకు, బ్రాహ్మణవాదులకు వ్యతిరేకంగా పోరాటం చేశాడని, తన రాజ్యంలో అన్ని కులాల వారికి మతాల వారికి సమాన ప్రాధాన్యం ఇచ్చేవాడని, మరాఠా ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాడని అన్నారు. కింది జాతివాడని బ్రాహ్మణులు పట్టాభిషేకం చేయలేదని, కులమత గోడల్ని భారతదేశంలో బద్దలు కొట్టాలని ఆయన ఆశయ సాధనవైపు అందరు పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భూమన్న, శివకుమార్, రాజు, మల్లేష్, శంకర్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి:మండలంలోని పడకల్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రసాద్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

శివాజీ పరమత సహనం కలవాడని శివాజీ యూత్ ప్రతినిధులు అంకం నరేష్ పురుషోత్తం, శ్రీధర్, సందీప్ అన్నారు. పాఠ్యపుస్తకాల్లో శివాజీ చరిత్రను పొందుపరచాలని తెలిపారు. పడకల్ గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గంగారెడ్డి, మాజీ సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ రిత్విక్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.


భీంగల్‌రూరల్‌లో..

భీంగల్ రూరల్:భీంగల్ పట్టణంతో పాటు మండలంలోని జాగిర్యల్, బడా భీంగల్, గొన్ గోపుల, పురాణిపేట్ గ్రామాలలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పల్లికొండ గ్రామంలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు.

జాగిర్యాల గ్రామంలో ఛత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో శివాజీ జయంతి ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ మానస, శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, ఎంపిటీసీ సుమలత, రాజేశ్వర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

నవీపేట్:మండలంలోని యంచ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ పోరాటయోధుడని యువతకు ఆదర్శప్రాయుడని అన్నారు.

డిచ్‌పల్లి :అసమానతలు లేని సమాజం కోసం ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో పోరాటం చేయాలని పిడిఎస్‌యూ టీయూ కార్యదర్శి జయంతి, సోషల్ మీడియా ఇంచార్జీ రవీందర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఛత్రపతి శివాజీ 394వ జయంతి సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ సమాజంలో అసమానతలు పోయి సమ సమాజ స్థాపన రావాలని కోరుకున్నాడని, తన రాజ్యంలో అన్ని కులాలకు మతాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చాడని తెలిపారు. శూద్రుడు అనే కారణంతో శివాజీకి ఆనాడు బ్రాహ్మణ మనువాదులు పట్టాభిషేకం చేయలేదని, నేడు మనువాదులు శివాజీ చరిత్రను అనుకూలంగా మార్చుకుంటున్నారని అన్నారు. భారతదేశంలో కుల వ్యవస్థకు మనువాద బ్రాహ్మణీయ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి విషయాన్ని అధ్యయనం చేస్తూ , సమాజం ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై ప్రతి విద్యార్థి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రిన్స్, జిల్లా నాయకురాలు దేవిక, యూనివర్సిటీ నాయకులు అక్షయ్, ప్రవీణ, రాకేష్, బిందు, శ్రుతి, పవిత్ర, వర్ధన్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ :జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నగరంలోని నడిబొడ్డున రైల్వే స్టేషన్‌వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ జిల్లా బంజారా నాయకులు బాదవత్ శంకర్ నాయక్, ఎంపీటీసీ శీను నాయక్, మెగావత్ శివరాం నాయక్, బానోత్ గోపాల్ నాయక్, విస్లావత్ సంతోష్ కుమార్, మాలోత్ మోతిలాల్ శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

బాల్కొండ :మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆర్మూర్ గల్లి భక్త హనుమాన్ మందిర్ నుండి వన్నెల్ బి ఎక్స్ రోడ్డు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విశోక తీర్థ స్వామీజీ (శ్రీ శివరామకృష్ణ తపోవన ఆశ్రమం వన్నెల్ (బి) గ్రామం) చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ విగ్రహం ఏర్పాటుకు సహకారం అందించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. విగ్రహ అవిష్కరణ , బైక్ ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై కే .గోపి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

మోపాల్: :మండలంలోని సింగంపల్లి గ్రామంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ జయంతిలో అరికెల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, శివాజీ జయంతి రోజున ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కోల గంగాధర్, గ్రామ యువకులు సురేష్, నవీన్, చరణ్, సంజీవ్ గంగారం తదితరులు పాల్గొన్నారు

మాక్లూర్:మండల కేంద్రంలో శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి, స్వీట్లు పంచుకున్నారు, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. యువకులు డీజే ఏర్పాటు చేసి నృత్యాలు చేశారు. గ్రామంలోని ప్రధాన వీధులగుండా బైక్ ర్యాలీతో శోభాయాత్ర చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్ కుమార్, ఎంపిటిసి వెంకటేశ్వర్ రావు, తిరుమల నర్సగౌడ్, దర్గాల సాయిలు, గాంధీ గౌడ్, హన్మ గౌడ్, యువకులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:డిచ్‌పల్లి, ఇందల్ వాయి మండల కేంద్రాలు, గ్రామాల్లో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డిచ్ పల్లి మండలంలోని సుద్దపల్లిలో బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి లో యే యువకులు డప్పు డప్పు వాయిద్యాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఎంబడి భూషణ్, మహేందర్, సాయిలు, క్రాంతి కుమార్, ప్రవీణ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.


కంఠేశ్వర్ : నివాళ్లు అర్పిస్తున్న మేయర్


శివాజీ విగ్రహ ప్రతిమతో స్మరాసని

నవతెలంగాణ-బాల్కొండ

శివాజీ జయంతి సందర్భంగా మండల కేంద్రానికి చెందిన చిన్నారి స్మరాసని ఒక చేతిలో ఖడ్గం మరో చేతిలో శివాజీ విగ్రహ ప్రతిమతో చూపర్లను అలరింప చేసింది. కాగా మండల కేంద్రంలోని శాంభవి పాఠశాలలో చదువుతున్న స్మరాసని పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని జిల్లా, రాష్ట్ర స్థాయిలో అవార్డులు తెచ్చుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బొట్ల మధుసూదన్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

నందిపేట్:నందిపేట్, పాతూర్, కుద్వాన్ పూర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జెండా ఆవిష్కరించి కొబ్బరికాయ కొట్టి పండ్లు పంపిణీ చేశారు. ఎస్సై జి.రాహుల్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు నాగ సురేష్, విడిసి చైర్మన్ నవీన్, బిజెపి మండల నాయకులు గాండ్ల నర్సాగౌడ్, లింగారెడ్డి, పంచరెడ్డి ఎర్రన్న, గంగాధర్‌గౌడ్, మాన్పూర్ భూమేష్ బైండ్ల ప్రశాంత్ , హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్:ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడితో కలిసి సోమవారం శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధైర్యానికి శివాజీ సూచికఅని అఖండ భారత వని కోసం పోరాడిన యోధుడు అని తెలిపారు. యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఈటెల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.


ఆర్మూర్:నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే

కంఠేశ్వర్:ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలోని ఆర్ఆర్ చౌరస్తాలోని విగ్రహానికి మేయర్ దండు నీతూ కిరణ్ పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షులు సిర్ప రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.


జక్రాన్‌పల్లి : పడగల్‌లో..


నిజామాబాద్‌రూరల్: నివాళ్లు అర్పిస్తున్న నాయకులు


డిచ్‌పల్లి...


కమ్మర్‌పల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే

29న బైక్ ర్యాలీ విజయవంతం చేయండి

- ఎన్సీఎస్ఎఫ్‌ను తెరిపించాలి
- సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జిల్లాలోగల చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించాలని, ఎన్సీఎస్ఎఫ్ సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీని సబ్ కమిటీలో చేర్చి తెరిపించి నడిపించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్యతో కలిసి నీలం రామచంద్రయ్య భవన్‌లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని ఇచ్చిన హామీ మేరకు నిజాం షుగర్ ఫ్యాక్టరీలపై పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు నాయకత్వంలో సబ్ కమిటీ వేయడం స్వాగతిస్తున్నామని తెలిపారు. సబ్ కమిటీలో ఎన్సిఎస్ఎఫ్ ఫ్యాక్టరీ లేకపోవడాన్ని మేము విబేధిస్తున్నామని, ఈ ఎన్సిఎస్ఎఫ్ సారంగాపూర్ కూడా ఈ ప్రాంత రైతులు కూడా తెలంగాణలో భాగమని తెలిపారు. దీనిని కూడా సబ్ కమిటీల్లో చేర్చాలని కోరారు. ఎన్సిఎస్ఎఫ్ సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీ 1962లో 23 వేలమంది రైతులు సభ్యులుగా 290 కోట్ల మూలధనంతో 99 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పడిందన్నారు. నాలుగు నియోజకవర్గాల పరిధిలో వేలాదిమంది కార్మికులు వ్యవసాయ కూలీలతో కుటుంబాలతో 5000 మంది రైతు కుటుంబాల్లో వెలుగు నింపింది ఈ ఫ్యాక్టరీ అని తెలిపారు. గత పాలకులు తప్పుడు విధానాలు, అవినీతి అధికారుల మూలంగా లాభాల బాటలో నడిపిన ఈ ఫ్యాక్టరీ 2008లో మూతపడిందని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో తెరిపిస్తామని రైతులకు హామీ ఇచ్చి మోసం చేశారని, అందుకే రైతులు వారిని పక్కన పెట్టి కాంగ్రెస్ను ను అధికారంలోకి తెచ్చారని అన్నారు.

ఈ చక్కెర ఫ్యాక్టరీలను ప్రభుత్వమే తెరిపించి నడిపించాలని డిమాండ్ తో సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో ఈనెల 29న భారీ బైక్ ర్యాలీని ఈ ఫ్యాక్టరీ పరిధిలోని నాలుగు శాసనసభ నియోజకవర్గంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. బైక్ ర్యాలీలో రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకెఎంఎస్)జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, పార్టీ నాయకులు నీలం సాయిబాబా, జెల్ల మురళి. సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

బాధ్యతలు చేపట్టిన అధికారులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన ఇద్దరు అధికారులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. పట్టణ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా గట్టు బస్వా రెడ్డి, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా వివేక్ నందా రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ నేరస్తులు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం డివిజన్ ప్రాంతంలో పోలీస్ శాఖలో విధులు నిర్వహించినట్లు తెలిపారు. ఖమ్మం రూరల్ పోలీస్ అసిస్టెంట్ కార్యాలయంలో ఏసిపిగా విధులు నిర్వహించిన బస్వా రెడ్డి ఎలా గాడిలో పెడతారో వేచి చూడాల్సిందే....

ఎంవిఐగా వివేకనంద రెడ్డి..

డివిజనల్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా వివేకనంద రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలని, ప్రమాదాలను తగ్గించాలని లక్ష్యంతో పనిచేస్తూ, వాహన తనిఖీలతో పాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహిస్తామని తెలిపారు.



మొరం తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

నవతెలంగాణ- బాల్కొండ

మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత అనుమతి లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నామని బాల్కొండ ఎస్సై కే గోపి సోమవారం తెలిపారు. తదుపరి చర్య కోసం మైనింగ్ శాఖకు అప్పగించామని ఎస్సై తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com

సర్పంచ్, ఉపసర్పంచ్‌కు సన్మానం



నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని లింగంపల్లి గ్రామంలో సోమవారం ఆర్య క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ గుండెల్లి సాయిలు, ఉపసర్పంచ్ పెద్ద బీర దామోదర్‌రావు శాలువాతో సన్మానించారు. వారు ఐదు సంవత్సరాలు గ్రామాభివృద్ధికి తోడ్పడ్డారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆర్య క్షత్రియ సంఘం అధ్యక్షుడు నాగోజీ కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు పెద్ద బీర కిషన్‌రావు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్లలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు దరూరి రజినీ కాంతాచార్యులు మాట్లాడుతూ... పుణ్యాహవచనము,అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయని, 23 శుక్రవారం రాత్రి రథోత్సవం, 24న అన్నదానం, 25న తెల్లవారుజామున నాగవేల్లి ఉంటుందని తెలిపారు. ఉత్సవాలు గ్రామకమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతాయని ఆయన తెలిపారు.

సీఐటీయూలో 146 మంది చేరిక

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైట్ వర్క్స్, పార్క్స్‌లో పనిచేసే మహిళ కార్మికులు 146 మంది మున్సిపల్ కార్మికులు సోమవారం మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. సిఐటియు కార్మికుల కోసం నిరంతరం పని చేస్తున్నదని తెలిపారు. సీఐటీయూ కార్మికుల పక్షాన వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని, ఈ పోరాటాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని మున్సిపల్ కార్మికులు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారు ఆకర్షితులై వాటర్‌వర్క్స్ సిబ్బంది సీఐటీయూలో చేరారని తెలిపారు. కామారెడ్డి వాటర్ వర్క్స్ సిబ్బందికి వారాంతపు సెలవులు, క్యాజువల్ సెలవులు అమలు చేయాలని, శానిటేషన్ వర్క్ వర్తింపజేస్తున్న విధంగా వాటర్ వర్క్స్ మహిళలకు ఆదివారం సెలవులు అమలు చేయాలన్నారు. కార్మికులందరికీ వారంతాపు సెలవులు అమలు చేయాలని, ప్రతి నెల 5వ తేదీ వరకు జీతాలు ఇవ్వాలని, నాలుగు నెలల ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ప్రధానమైన అత్యవసర పనుల పర్యవేక్షణ అధికారి ముఖ్య అధికారులు నియమించాలన్నారు.

ఏతః అటెండెన్స్ తీసుకోవాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, కార్మిక బకాయిలు కార్మికుల అకౌంట్లలో జమ చేయాలని, బుర్ర మత్తడి వద్ద గల ప్రమాదకరమైన రేకుల షెడ్డును తొలగించి శాశ్వత షెడ్డు నిర్మించాలని, తదు పరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అధికారు లను కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజనర్సు, ఎండి మహబూబా అలీ, శానిటేషన్ అధ్యక్షులు నాయకులు దీపక్, మామిండ్ల వేణు పాల్గొన్నారు.

సిఐటియులో చేరింది వీరే..

పి.ప్రభాకర్, కె.నర్సింహులు, ఎల్.శంకర్, జనార్ధన్, బి.గంగాధర్, ఎస్.నాగరాజు, ముదాం కృష్ణ, టి.రాజు, ముదాం అంజమని, అబ్బాస్, మీసాల రవి, అంగళ్ళ భూలక్ష్మి, అన్నపెల్లి శీను, కె.సాయిలు, లింగం రాములు, ఎ.శంకర్, జి.భాస్కర్, కె.సాయిలు, కె.ప్రభు, కె.లింగం మల్లవ్వ, కృష్ణ, అంజత్, రాజు, బి.నరేష్, డి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.



సీఐటీయూలో చేరిన పలువురు

ఛత్రపతి శివాజీ విగ్రహానికి ఘన నివాళ్లు

నవతెలంగాణ- నవీపేట్

మండల కేంద్రంలోని శివాజీ చౌక్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి సవిత బుచ్చన్న హాజరై మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యాదగిరి గౌడ్, ఎంపీటీసీ రాధా, కృష్ణ, రాజేందర్ గౌడ్, గణేష్, రాము, భూషణ్, బాలగంగాధర్, సుంకరి రాజు, భాను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ఆధ్వర్యంలో.. సబ్జెక్టు నాలెడ్జ్ పరీక్షలు



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని విద్య హైస్కూల్ లో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో సబ్జెక్ట్ పట్టణంలోని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల పదోతరగతి విద్యార్థులకు నాలెడ్జ్ టెస్ట్ సోమవారం నిర్వహించారు . అభినయ్-కాంతి హైస్కూల్, అఖిల-నారాయణ హైస్కూల్, శృతిక బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులూ మొదటి మూడు స్థానాల్లో విజయం సాధించారు. వారికి ముఖ్యఅతిథి రోటరీ అధ్యక్షులు పట్వారి గోపికృష్ణ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గోపికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో సమయపాలన పాటించి 100శాతం ఉత్తీర్ణతతో ఆర్మూర్ ను మొదటి స్థానంలో నిలపాలని సూచించారు.జీవితంలో క్రమశిక్షణ చాలా ముఖ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి రోటరీ మాజీ అధ్యక్షులు పుష్పకరావు, కోశాధికారి లక్ష్మి నారాయణ, ఉపాధ్యాయులు లావణ్య, ఇమ్రాన్, వాసు, రాజేశ్, వివిధ పాఠశాలల అధ్యాపకులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

దినేష్ కులచారికి సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

బిజెపి జిల్లా అధ్యక్షునిగా నియామకమైన దినేష్ కులాచారిని మర్యాదపూర్వకంగా జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంనందు సోమవారం కలిసి సన్మానించినట్టు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్, తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పులి యుగంధర్, ఉపాధ్యక్షులు పల్లె శ్రీనివాస్, కార్యదర్శులు ఖాందేశ్ ప్రశాంత్, మిర్యాల్ కర్ కిరణ్, ఓబీసీ మోర్చ పట్టణ అధ్యక్షులు భాశెట్టి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యూనివర్సిటీలో డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి 2024 డైరీని సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ గంట చంద్రశేఖర్, కామర్స్ డీన్ ప్రొఫెసర్ రాంబాబు, ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ లావణ్య, ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్, సాయ గౌడ్, విజయలక్ష్మి, భాస్కర్, వినోద్, డాక్టర్ ప్రసన్న రాణి, డాక్టర్ పున్నయ్య, బోధన, బోధనేతర, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



డైరీని అవిష్కరిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ రూపొందించిన 2024 డైరీని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఆవిష్కరించారు. డైరీని ఆసక్తిగా పరిశీలించిన కలెక్టర్, అందులో పొందుపర్చిన అంశాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, జిల్లా ఎన్నికల నోడల్ అధికారి సురేష్ కుమార్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్, వినోద్ కుమార్, భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

ఆటో, బైక్ ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు



నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గం(పి) గ్రామ శివారులో సోమవారం ఎదురెదురుగా వస్తున్న ఆటో, బైక్ ఢీకొన్నాయి. ఈప్రమాదంలో బైక్‌పైన ఉన్నవారు కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు సమాచారం.

గ్రామాలు, తండాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

- జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

గ్రామాలు, తండాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యమని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అన్నారం, స్కూల్ తండాల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్యంలో భాగంగా సీసీరోడ్లు, డ్రయినేజీలు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద నిర్మిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పంచాయతీ కార్యదర్శి రాజేష్, కాంగ్రెస్ నాయకులు రెడ్డి నాయక్, చందర్‌నాయక్, కుమ్మరి శంకర్, సల్మాన్, బోజు నాయక్, వడ్ల లక్ష్మీరాజ్యం, నామాల రవి, ఇర్షద్ తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దువాగు సమస్య పరిష్కరించాలి

- కలెక్టరేట్ ఎదుట జాంకంపేట్ గ్రామస్తులు ఆందోళన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వేల్పూరు మండలంలోని జాన్కంపేట్-పచ్చల నడ కుడ గ్రామాల మధ్య నెలకొన్న సరిహద్దు వాగు సమస్య పరిష్కరించి రెండు గ్రామాల్లో శాంతి నెలకొల్పాలని జాన్కం పేట గ్రామస్తులు కోరారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయానికి జాన్కంపేట్ గ్రామస్తు లు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో కలెక్టరేట్ చేరుకోవడంతో కొద్దిసేపు స్వల్ప ఉద్రిక్తత ఏర్పడింది. ఆర్డీవో వెంటనే వెంటనే రావాలని నినాదాలు చేశారు. గ్రామంలో ప్రజా ప్రతినిధి, ఆర్‌డిఓ వారికి మద్దతిస్తున్నారని ఆరోపించారు. సమస్య పరిష్కరిస్తామని సముదాయించడంతో ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జానకంపేట గ్రామస్తులు మాట్లాడుతూ సరిహద్దు వాగు సమస్యపై గత కొన్ని రోజుల క్రితం కలెక్టర్‌కు విన్నవించినా ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాల నుంచి ఇరు గ్రామాల మధ్య పెండింగ్లో ఉన్న సరిహద్దు వాగుసమస్యపై కలెక్టర్, ప్రభుత్వం దృష్టిసారించి ప్రత్యేక చర్యలు తీసుకొని సరిహద్దు వాగు సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

పెరిగిన కరువు భత్యాన్ని బీడీ కార్మికులకు అమలు చేయాలి

నవతెలంగాణ-బోధన్

బీడీ కార్మికులకు ప్రభుత్వం పెంచిన కరువు భత్యాన్ని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం బోధన్ పట్టణంలోని తట్టికోటలో బీడీ కార్మికులతో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గల బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్నీ కేటగిరీల కార్మికులకు కరువు భత్యం (వీడీఏ) పెరిగిందని, వినిమయ ధరల సూచీ 1696 నుంచి 1809 పాయింట్లకు పెరిగిందని తెలిపారు. అంటే 113 పాయింట్లు పెరిగాయని, 1994 అగ్రిమెంట్ ప్రకారం పాయింటుకు 10 పైసల చొప్పున, 11 రూపాయల 30 పైసలు పెరిగిందని తెలిపారు. ఈ పెరుగుదల 2024 ఏప్రిల్ 01 నుంచి అమలులోకి వస్తుందని కావున బీడీ కార్మికులకు 1000 బీడీలకు కరువు భత్యం (విడిఏ) 11.30 పైసలకు గాను పెరిగిన 245 రూపాయల 08 పైసలను 2024 ఏప్రిల్ 01 నుంచి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నెలసరి జీతాల ఉద్యోగులైన బీడీ సార్టర్, ఆకు, తంబాకు పంచేవారు, గుమస్తాలకు, అకౌంటెంట్లకు, బట్టీవాల, చెన్నీవాల, గంపవాల, వాచ్‌మెన్‌లకు నెలకు 339 రూపాయల చొప్పున పెంచి 2024 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ ప్యాకర్లకు ఒక్కరోజు పనికి 11 రూపాయల 30 పైసలు చొప్పున వివిధ రకాల నమూన బీడీ ప్యాకింగ్ కలిగిన లక్ష బీడీ ప్యాకింగ్‌కు కరువు భత్యం ఎంత అనేది నిర్ణయించబడుతుందని తెలిపారు. పెరిగిన కరువు భత్యం రాష్ట్రంలోని 07 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందన్నారు. కాబట్టి పెరిగిన కరువు భత్యం అమలు చేయించేందుకు పోరాడాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ బీడీ కార్మికులందరికీ పిలుపునిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ ఏరియా కమిటీ నాయకురాలు జె.గంగామణి, కె.లక్ష్మి, జి.సుజాత, జ్యోతి, సునంద, అరుణ, రాజమణి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



రేపు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

- జయంతి ఉత్సవాలకు హాజరుకానున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-బోధన్/పిట్లం

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి ఉత్సవాలు ఈనెల 21 తేదీన బుధవారం నాడు అధికారికంగా నిర్వహిస్తున్నట్లు బంజారా సేవా సంఘం నాయకులు తెలిపారు. సోమవారం బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో బంజారా సేవ సంఘం నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని 27వ తేదీన అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి హాజరవుతున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి బోధన్ నియోజకవర్గంలోని బంజారా నాయకులు, మహిళలు, యువకులు సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బంజారా సేవా సంఘం నాయకులు తారాచంద్, దూప్‌సింగ్, సంజీవ్ నాయక్, గణేష్ నాయక్, రవిదాస్, మోజీరామ్, సరిదాస్, ప్రవీణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయలి

పిట్లం: సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు బంజారా సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బంజారా నాయకులు తుకారం, రవి, రాజు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మండల కేంద్రంలోని సాయి ఫంక్షన్‌హాల్‌లో నేడు సేవాలాల్ 285వ జయంతి వేడుకలను నిర్వహించ తలపెట్టినందున ముఖ్య అతిథిగా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాతారావు హాజరుకానున్నారని తెలిపారు. అందుకుగానూ మండలంలోని తాండవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.



మాట్లాడుతున్న సంఘం నాయకులు

కొలతల ప్రకారం ఉపాధిహామీ పనులు నిర్వహించాలి

- ఎంపీడీవో సవితరెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి



ఉపాధిహామీ కూలీలు కొలతల ప్రకారం పనులు నిర్వహించి, పనికి తగిన వేతనాన్ని పొందాలని ఎంపీడీవో సవితరెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని మద్దికుంటలో ఉపాధిహామీ పనులను పరిశీలించారు. మద్దికుంట, అన్నారం నర్సరీలను పరిశీలించి, ఖాళీగా ఉన్న నర్సరీ బ్యాగుల్లో, విత్తనాలు గాని, విత్తనాల నారు గాని నాటి, మొక్కలు నాటే సమయానికి, మొక్కలను ఏపుగా పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ ధర్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు అరవింద్‌రెడ్డి, సాగర్, ఉపాధిహామీ క్షేత్ర సహాయకులు చిన్నస్వామి, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు గంగారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం వితరణ

నవతెలంగాణ-ఆర్మూర్



జిల్లా పరిషత్ ఆలూరు ఉన్నత పాఠశాలలో సోమవారం 10వ తరగతి విద్యార్థులకు ఆలూర్, గంగారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారి కుమార్తె విజయభారతి నెల రోజుల పాటు అల్పాహార వితరణను అందిస్తానని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించాలని,, నగదు ప్రోత్సాహం సైతం అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎం నరేందర్,, మహేష్ ,,సుభాష్, విజయ్, రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/s Shriram Finance Ltd, Korutla Branch, Dist. Jagityal** agreed to accord Loan to **Akkunoor Narsaiah** S/o Dasharath, Age 45 Yrs, Occ: Business, R/o H.No.2-122, Yergatla (V) Yergatla (M) (Old Morthad Mandal), Nizamabad (Dist) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to crate first charge against schedule proerty mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the Open Plot No.3 in Sy No.432/అ admeasuring total site area of the plot (54-3+47-3)/2 x 42-0=2131.50 Sq.fts equal to 236.83 Sq. Yds or 198.02 Sq.Mtrs situated at Yergatla Village of Yergatla (M) (Old Morthad Mandal), Nizamabad (Dist) within the limits of GramPanchayat Yergatla Village, under the jurisdiction of Regn. Sub Dist. Bheemgal and Regn.Dist Nizamabad (Subject matter of Regd.Sale Deed Doct No. 1558/2015 Dtd.30.03.2015)

Within one boundary as

North: Plot No.2 of Suvarnagari Rajaram

South: Plot No.4 of Vadloor Bal Raju

East: Land of Baddam Gangadhar

West: 24-0" wide G.P Road

(R. JAGADISHWAR RAO)
Advocate